విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,సోమవారం 22, ఏప్రిల్ 2024

బీజేపీతో టీడీపీ పొత్తు..మోదీకి జగన్ తొత్తు-ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల

విశాలాంధ్ర-నందికొట్కూరు: ఏపీ కి ప్రత్యేక హెూదా పదేళ్ల క్రితం వచ్చి ఉండాలనీ. కానీ హెూదా తీసుకురావడంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఘోరంగా విఫలమై చేతులు ఎత్తేశాడనీ , అది కాంగ్రెస్ తోనే సాధ్యమని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి అన్నారు. ఆదివారం ఏపీ న్యాయ బస్సు యాత్ర నందికొట్కూరుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ నుంచి పటేల్ సెంటర్ వరకు భారీ జన సమీకరణ మధ్య వైయస్ షర్మిల రెడ్డి నందికొట్కూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్ కు ప్రజలు బ్రమరథం పట్టారు. పటేల్ సెంటర్లో అశేష జనవాహిని మధ్య వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ బిజెపితో టిడిపి పొత్తు, రాష్ట్రంలో మోడీకి జగన్ తొత్తు అని ఎద్దేవ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తే ఒక్కో నియోజకవర్గానికి 100 పరిశ్రమలు వచ్చేవనీ దాంతో ఎంతో అభివృద్ధి జరిగి మన బిడ్డలకు ఎన్నో ఉద్యోగాలు వచ్చేవన్నారు. కడప స్టీల్ ఫ్యాక్టరీకి గతంలో వైఎస్ఆర్ శంకుస్థాపన చేశారనీ. తిరిగి జగన్ మరోసారి శంకుస్థాపన చేశాడన్నారు. ఇంకా ఎన్నిసార్లు పదేపదే శంకుస్థాపనలు చేస్తావ్ జగన్ అంటూ విరుచుకుపడ్డారు. ఇలాంటి పార్టీకి మళ్లీ ఓటు వేసేకన్నా డ్రైనేజీలో వేయడం ఎంతో మేలని తెలిపారు. రైతుల సంక్షేమానికి రూ.300 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని జగన్ చెప్పలేదా అని ప్రశ్నించారు. మద్దతు ధర లేకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అవేమీ కనపడటంలేదా అంటూ జగన్ పై మండిపడ్డారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజల చేతికి చిప్ప మాత్రమే మిగిలిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని చెప్పారు.ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఆ తర్వాత ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని నాసిరకం మద్యం అమ్ముతూ ప్రజల జీవితాలను నాశనం చేశారని విమర్శించారు. ప్రత్యేక హెూదాను సాధిస్తామని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని,రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం వద్ద తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. ఇంత మంది ఎంపీలను పెట్టుకుని హెూదాను ఎందుకు సాధించలేక పోయారని ప్రశ్నించారు. వైసీపీ, టిడిపి నేతలు ఇచ్చే డబ్బులు తీసుకోవాలని ఓటు మాత్రం కాంగ్రెస్ కు వేయాలని కోరారు. రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనేది తన తండ్రి వైఎస్సార్ ఆకాంక్ష అని వైఎస్సార్ ఆకాంక్ష నెరవేరాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్, సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, రఘురాంమూర్తి, రమేష్‌బాబు, సిపి ఎం జిల్లా నాయకులు నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు నాగ మధు యాదవ్, ధర్మారెడ్డి, ఈ నాయ తుల్లా, జాను, వేల్పుల నాగన్న, నాగలింగం, గాబ్రెల్, సీపీఐ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రహస్యంగా జగన్... బహిరంగంగా బాబు మోడీతో జత కట్టారు

నంద్యాలలో ఇండియా కూటమి జెండా ఎగరడం తథ్యం

సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు కాంగ్రెస్ అభ్యర్థి గోకుల కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : తమ పదవులను కాపాడు కోవడానికి, అక్రమ కేసుల నుండి బయటపడడానికి వైసీపీ వ్యవస్థాపకుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కలసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఇండియా కూటమి తరపున నంద్యాల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న గోపవరం గోకుల కృష్ణారెడ్డిలు అభిప్రాయపడ్డారు.ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి గోకుల కృష్ణారెడ్డి తమ విజయం కోసం మద్దతు ఇవ్వాలని సిపిఐ పార్టీ నాయకులను, ప్రజాసంఘాల నాయకులను కలిశారు. అనంతరం నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ లో ఉన్న స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం నందు సిపిఐ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అలాగే చంద్రబాబు నాయుడులు కలిసి పరోక్షంగా భారతీయ జనతా పార్టీకి మద్దతిస్తు మళ్లీ ప్రజల ముందుకు వచ్చి మమ్మల్ని ఓటేసి గెలిపించండి అని చెప్పడం ఎంతవరకు సమంజసమని వారు విమర్శించారు.ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా ఉన్న పార్టీల నేతలపై కక్ష సాధింపు చర్యలతో కేసులు బనాయిస్తూ అరెస్టులు చేసి జైలుకు పంపడం దేశ ప్రజలందరికీ తెలిసిన విషయమేనన్నారు. ఏది ఏమైనా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోనున్న గోకుల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. నంద్యాల నియోజకవర్గ ప్రజల సహకారంతో "ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి మూడు రంగుల జెండా"ఎగరవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతా మోహన్ రావు, చింతల సుధాకర్,ఎస్ వై డి ప్రసాద్, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు నాగరాముడు,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ప్రభాకర్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడులు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గోకుల కృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేసిన తరువాత నంద్యాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకులను, కాంగ్రెస్ నాయకులను కలుపుకొని ప్రచారం నిర్వహిస్తూ గోపవరం గోకుల కృష్ణారెడ్డి గుర్తు అయిన "హస్తం గుర్తుపై"ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందని వారన్నారు. విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు, సోమన్న, సీనియర్ నాయకులు సంజీవులు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వీఆర్ఏ మృతి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: నంద్యాలతహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ పుల్లయ్య సొంత గ్రామమైన బిల్లలాపురంలో ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. పుల్లయ్య నంద్యాల తహసీల్దార్ కార్యాలయంలో 27 ఏళ్ల పాటు సేవలందించారు. సమాచారం తెలుసుకున్న రెవిన్యూ సిబ్బంది గ్రామానికి వెళ్లి పుల్లయ్యకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసినరాష్ట్ర పర్యవేక్షకులు

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల కేంద్రంలోని ఏపీ మోడల్‌స్కూల్ లో జరిగినటువంటి ప్రవేశ పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పర్యవేక్షకులు ఎం.వి. కృష్ణారెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. శిరివెళ్లలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి ప్రవేశపరీక్ష ఉదయం 10నుంచి12 గంటల మధ్య జరిగింది. ఈప్రవేశ పరీక్షకు స్టేట్ అబ్జర్వర్‌గా, పర్యవేక్షకులుగా, విజయవాడ నుండి జాయింట్ డైరెక్టర్ మోడల్ స్కూల్స్ ఎంవీ కృష్ణా రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులకు ప్రథమచికిత్స, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, పోలీసు భద్రత తదితర అంశాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 164 మోడల్ స్కూల్‌లలో ఆదివారం ప్రవేశ పరీక్ష జరిగినదన్నారు. 36,079 మంది దరఖాస్తు చేసుకోగా 31,376 మంది విద్యార్థులు పరీక్ష రాశారని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం మీద 87% విద్యార్థులు హాజరయ్యారన్నారు. గతేడాదితో పోలిస్తే మెరుగైన హాజరుశాతమని పేర్కొన్నారు. ఆయనతో పాటు పాఠశాల ప్రధానాచార్యులు డా.ఇష్రత్‌బేగం, ఎంఈఓ శంకర్ ప్రసాద్ హాజరు అయ్యారు.

వైసీపీ గెలుపుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర-చాగలమర్రి : నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల పార్లమెంటరీ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోనినేలంపాడు, రాంపల్లె, చిన్నబోధనం, మద్దూరు, బ్రాహ్మణపల్లె, మల్లెవేముల, గొట్లూరు, రాజోలి, కలుగోట్లపల్లె గ్రామాల కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త,నాయకులు ఆయా గ్రామాలలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి గెలుపు కోసం పనిచేయాలన్నారు.ఈసమావేశంలో ఎంపీపీ వీరభద్రుడు, పార్టీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి,సర్పంచ్‌లు ప్రతాప రెడ్డి,యామా నరసమ్మ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిల్పా చక్రపాణి రెడ్డిని గెలిపించాలి



విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో శిల్పా చక్రపాణి రెడ్డిని గెలిపించాలని 6వార్డు ఇంచార్జ్ అహమద్ రసూల్ పేర్కొన్నారు. 78 వ బూతుకు సంబంధించి మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో శిల్పా చక్రపాణిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టండి ఎమ్మెల్యే గంగుల

విశాలాంధ్ర-శిరివెళ్ల : మండల పరిధిలోని బోయలకుంట్లలో వైసీపీ ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి గంగుల బ్రిజేంద్ర రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ జింకల నాగన్న ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేసిన వైసీపీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే గంగుల పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆళ్లగడ్డ నుండి తనను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం, మండల వైసీపీ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి వైసీపీ సీనియర్ నేత అబ్దుల్ సలాం ముజఫర్ హుస్సేన్,సొసైటి చైర్మన్ జింకల శివలింగం ఆలయ చైర్మన్ జింకల నారాయణ జబ్బార్ ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్షకు 94 మంది హాజరు

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: స్థానిక మోడల్ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన 2024-25 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశం కోసం జరిగిన పరీక్షకు 94 మంది విద్యార్థులు హాజరైనట్లుఎంఈఓ వీర ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేశంకోసం ఆన్లైన్‌లో 125 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారు. పరీక్షకు 31 మంది విద్యార్థులు గైరాజరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి- ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం సలీంనగర్ లో వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డికి 35 వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సలీమ్ నగర్ వార్డు కౌన్సిలర్ చింపింగ్ బాసిద్ నాయకులు అదిల్, పైలెట్ గౌస్, మౌలాలి, ఖాన్, దాదా, జవిద్ ఫర్హతుల్ల అద్వర్యంలో వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మే 13న జరగబోవు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

12 వ వార్డు యువకులు టీడీపీలోకి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం 12వ వార్డు ఇంచార్జ్ గాలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మాభాష, ఖాజా హుస్సేన్, బషీర్, సమీర్, హుమాయుద్దీన్, బాలాజీ, షేక్షా, హుస్సేన్ లతోపాటు 30 మంది యువకులు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి ఉపాధి అవకాశాలేకుండా ఉన్న పరిశ్రమలు సైతం తరిమివేశారన్నారు. చదువుకున్న నిరుద్యోగులు ఎంతోమంది ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలి పోయారని ఇకనైనా మేల్కొని మే 13న జరిగే ఎన్నికలలో నంద్యాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిలను ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

నంద్యాలలో రోజురోజుకు ప్రజల్లో నమ్మకం కోల్పోతున్న టీడీపీ

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల పట్టణం 7వ వార్డు ఫారుక్ నగర్ నుండి సీనియర్ టీడీపీ నాయకుడు మస్తాన్ బాబా, వారికి సంబందించిన 100 కుటుంబాలు ఆదివారం మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డా. నౌమాన్ , కౌన్సిలర్ కలాం, సాధిక్‌లఆధ్వర్యంలో టీడీపీని వీడి వైసీపీలో చే రారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. అందరు సమయస్ఫూర్తిగా ఉంటూ ఓ లక్ష్యంతో వైసీపీ విజయానికి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలను అత్య ధిక మెజారీటీ అందించేందుకు కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మాట్లాడుతూ నంద్యాల ఓల్డ్ టౌన్‌కు సంబంధించిన 12 వార్డులో రానున్న ఎన్నికల్లో వైసీపీకి అత్యధిక మెజారిటీ వచ్చేందుకు కృషిచేయాలని కోరారు. టీడీపీని వీడి వైసీపీలోకి వచ్చిన మస్తాన్‌బాబకు శిల్పా కుటుంబం గురించి తెలుసన్నారు. రాష్ట్రంలో జగన్ మో హన్‌రెడ్డి ప్రభుత్వంలో పేదలందరికి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథ కాలు అందించారన్నారు. నంద్యాలలో ముస్లింలకు రోజాకుంట వద్ద షాదీఖానా, సాయిబాబ నగర్ వద్ద షాదీఖానా, ఎన్టీఆర్ షాదీఖాన పక్క ఉర్దూ స్కూల్ లను ఏర్పాటు చేశామన్నారు. ఉర్దూ కళాశాల నిర్మాణానికి 15కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.

రాష్ట్రంలో జగనన్న సీఎం కావాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిరెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిల విజయానికి ప్రతి ఒక్కడు కృషి చేయాలని కోరారు.

వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరగడం ఖాయమని,టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు ఉలవల నరసింహుడుతో పాటు, మీర్జాపురం గ్రామ యువకులు, తుమ్మలపెంటకు చెందిన మైనార్టీలు భారీ సంఖ్యలో వైసీపీని వీడి టీడీపీకి జైకొట్టారు.ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీసీ సమక్షంలో 200 కుటుంబాలు, వేణు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు, తుమ్మలపెంటకు చెందిన 20 మైనార్టీ కుటుంబాలు పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి.మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి బీసీకి ఉలవల నరసింహుడు ఆధ్వర్యంలో గజమాలవేసి లలిత సుందరేశ్వరి దేవాలయం నుండి పార్టీ కార్యాలయం వరకు భారీ స్వాగతం పలికారు. భారీ చేరికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ అన్ని వర్గాలకు వైసిపి పాలనలో అన్ని వర్గాలు దగా పడ్డాయన్నారు. టీడీపీ అంటేనే బీసీల పార్టీని, వాల్మీకులకు అండగా ఉంటుందని తెలిపారు. వైసీపీ నాయకులు సంక్షేమ పథకాలు అంటున్నారేకానీఅవి ఎవరికిచ్చారని ప్రశ్నించారు. కరెంటు చార్జీలు పెంచారని, అమ్మ ఒడి అంటూనే అమల్లో ఎన్నో నిబంధనలు పెట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కుతున్నారే కాని లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు పడలేదన్నారు. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని వైసిపి నాయకులు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.

నవరత్నాల పేరిట నవ మోసాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్కు దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ప్రజా ప్రభుత్వం ఏర్పడడం తథ్యమని తెలిపారు.

ప్రజా సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల పట్టణం 9వ వార్డు గుడిపాటిగడ్డ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చెన్నంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. వారితో పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, ఏవిఆర్ ప్రసాద్, తులసిరెడ్డి, జిల్లెల్ల శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.

ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హుస్సేన్‌భాష

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరగొడ్ల హుస్సేన్ భాషను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం పీసీసీ అధ్యక్షురాలు షర్మిల హుస్సేన్ భాషకు బి ఫారం అందజేశారు. ఈనెల 23వ తేదీ మంగళవారం రోజున ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హుస్సేన్ భాష నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు.

ఈసందర్భంగా తనకు సహకరించిన కాంగ్రెస్ పెద్దలకు, నంద్యాల పార్లమెంటు అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమం కాదు..సంక్షోభ రాష్ట్రం-టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ

విశాలాంధ్ర-బనగానపల్లె: పన్నుల బాదుడతో రాష్ట్ర ప్రజల రక్తం పీల్చిన మాయగాడు జగన్ రెడ్డి అన్ని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్థన్ రెడ్డి విమర్శించారు. బనగానపల్లె పట్టణం దొరకోట ఏరియాలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ప్రజాగళంకార్యక్రమంలో అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా బీసీ మాట్లాడుతూ అన్న కాంటీన్, పండుగ కానుక, పెళ్లి కానుక, చంద్రన్న భీమా, బెస్ట్ అవైలబుల్‌స్కూల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు సబ్సిడీలు, దళిత, బిసిల పథకాలు ఇలా 100కు పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసి పేద ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన అసమర్థ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని అందుకే ప్రజలు మరో 20రోజుల్లో జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయబోతున్నారని, రూ. 10లు ఇచ్చి రూ. 100లు కొట్టయడమే జగన్ పాలసీ, స్పెషలిటీ అని విమర్శించారు. ఈ జగన్ ప్రభుత్వం పెంచిన విద్యుత్, ఆర్టీసీ, మద్యం ధరలు, పన్నులు, పెట్రోల్ ధరలు, బాదుడు అప్పుల వల్ల ఒక్కో కుటుంబ పైన గడిచిన ఐదు ఏళ్లలో 5 నుంచి 6 లక్షలు భారం మోపాడు అని ధ్వజమెత్తారు.అలాగే చంద్రబాబు ప్రకటించిన 6 పథకాలను ఇంటింటికి ప్రజలకు వివరించారు.

నేడు డయల్ యువర్ డి.ఎం.

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్లలో ఆదివారం డిపో మేనేజర్ తిరుపతయ్య విలేకరుల సమావేశంతో మాట్లాడుతూ ప్రజారవాణా సమస్యలపై సోమ వారం (నేడు) ఉదయం 11 నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహింస్తున్నట్లు తెలిపారు. కోవెలకుంట్ల డిపో పరిధిలో ఏవైనా సమస్యలు, ఫిర్యాదులను సెల్ నెంబర్ 99592 25798కు తెలపాలని కోరారు. ఈఅవకాశాన్ని డిపో పరిధిలోని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తిరుపతయ్య కోరారు.

బి ఫారం అందుకున్న టీడీపీ అభ్యర్థులు

విశాలాంధ్ర- నెట్‌వర్క్: నంద్యాల జిల్లా పరిధిలోని డోన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిఎన్ఎండి ఫరూక్, ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ, పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరితారెడ్డి, నంది కొట్కూరు అభ్యర్థి గిత్తా జయసూర్యలతో పాటుగా ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలు ఆది వారం బి ఫారం అందుకున్నారు. రాజధాని అమరావతిలోని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో వారు ఎన్ని కల్లో విజయం కోసం దిశానిర్దేశం చేశారు. అభ్యర్థులు విజయమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రతిగ్రామాన్ని అభ్యర్థి స్వయంగా పర్యటించాలని చంద్ర బాబు తెలిపారు. తాను, లోకేష్, పవన్ కళ్యాణ్ సైతం ప్రచారానికి వస్తామని పేర్కొ న్నారు.

నేడు నామినేషన్ వేయనున్న భూమా అఖిలప్రియ : జనసేన, బిజెపి బలపరిచిన టీడీపీ పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ సోమవారం తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొని మద్దతు ఇవ్వాలని టిడిపి వర్గాలు తెలిపాయి.

విజయవంతం చేయండి: టీడీపీ- జనసేన-బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా భూమా అఖిలప్రియ సోమవారం ఉదయం నామినేషన్ వేయనున్నారని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేనపార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి పిలుపు నిచ్చారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 9 గంటల లోపు ఆళ్లగడ్డలోని కార్యాలయానికి జనసేన నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు హాజరు కావాలన్నారు.

యాళ్లూరు టీడీపీ నాయకులు వైసీపీలోకి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: నంద్యాల నియోజకవర్గ పరిధిలోని గోస్పాడు మండలం యాళ్ళూరు గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే రవిరెడ్డి, మాజీమంత్రి శిల్పా మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. మంచాల కుటుంబ సభ్యులు వారి సన్నిహితులు రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ నాగిరెడ్డి, నాయకులు రామసుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో మంచాల రామకృష్ణ రెడ్డి, ఈదుల రామేశ్వర రెడ్డి, శివానంద రెడ్డి,మోహన్ రెడ్డి, రాజారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, చాకలి మద్దిలేటి, ఫోటో శీను, గుర్రెడ్డి, దామోదరరెడ్డిల కుటుంబ సభ్యులు చేశారు.మాజీమంత్రి శిల్పావారికి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయడంతోనే టీడీపీని వీడి వదలి పార్టీలో చేరుతున్నారన్నారు. మరోసారి వైసీపీ అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్పా రవి, ఎంపీ పోచా.బ్రహ్మానందరెడ్డిలు ఎన్నికల బరిలో ఉన్నారనీ వారికి మీ అమూల్యమైన ఓటును "ఫ్యాను' గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

అభివృద్ధి చేసిన వారికే మన ఓటు

విశాలాంధ్ర-డోన్ రూరల్: అభివృద్ధి చేసిన వారికే మన ఓటు వేయాలని మునిసిపల్ చైర్మన్ రాజేష్ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ రఫీ అన్నారు.ఆదివారం ప్రచార కార్యక్రమంలోభాగంగా 7వ వార్డు రాజీవ్ నగర్‌లో వైసీపీ నాయ కులు,కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు.ప్రతి గడపకు ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ డోన్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మే13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వేయించి బుగ్గనను భారీ మెజారిటీతో గెలిపించి మన అభివృద్ధిని కొనసాగించుకోవాలని తెలిపారు. బీసీ సెల్ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ దినేష్‌గౌడ్, యూత్ విభాగం అధ్యక్షులు రాజవర్ధన్, పట్టణ అధ్యక్షులు కురుకుందహరి, కౌన్సిలర్ మిట్టరవి, నాగేంద్ర, పెయింటర్ మాబు, మేడా రఘు, వడ్డే రంగస్వామి, పొలిమేర సుధాకర్, డేనియల్, షాషా, భాషా, శీను, మధు, సుబాన్, రహంతుల్లా, రెహమాన్, సిద్ద, ఖాజావలి, కాశీ,సోషల్ మీడియా మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,సోమవారం 22, ఏప్రిల్ 2024

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి- పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన తాయప్ప కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. పత్తికొండలోని రామకృష్ణనగర్‌కు చెందినతాయప్ప మార్కెట్‌యార్డులో దినసరి కూలిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. శుక్రవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి తన ఇంటి మీద వర్షపునీరు ఆగడంతో శనివారం ఉదయం తాయప్ప ఆగి ఉన్న వర్షం నీరు తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పి.రామచంద్రయ్య మృతదేహాన్ని పరామర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.7 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రఉపాధ్యక్షులు గురుదాస్, సీపీఐ మండల కార్యదర్శి డి.రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజ నేయులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్ ఉన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ ర్యాలీ

విశాలాంధ్ర- కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూలు నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నుంచి కలెక్టరేట్ మీదుగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహం, రాజీవాహర్, పాత బస్టాండు, గడియారం ఆసుపత్రి వరకు ర్యాలీ పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ ర్యాలీలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు శ్రీనివాస రావు, మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాగ రాజు, మాజీ కార్పొరేటర్ గిడ్డమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు కృష్ణారెడ్డి, రమణ, సీపీఐ నగర్ నాయకులు కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు బిసన్న తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి రామచంద్రయ్య నామినేషన్‌కు తరలిరండి

విశాలాంధ్ర-పత్తికొండ: ఇండియా కూటమి బలపరుస్తున్న పత్తికొండ నియోజకవర్గ సీపీఐ అసెంబ్లీ అభ్యర్థిగా పి. రామ చంద్రయ్య సోమవారం (నేడు) నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. నామినేషన్ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ పాల్గొంటారని, ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ హాజరవుతారని తెలిపారు.సీపీఐ , సిపిఎం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు పత్తికొండకు నారాయణ రాక

సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డాక్టర్ కె. నారాయణ నేడు (సోమవారం) పత్తికొండ కు వస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరుస్తున్న పత్తికొండ నియోజకవర్గం సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కె. నారాయణ హాజరవుతున్నట్లు తెలిపారు. పార్టీశ్రేణులు పి. రామ చంద్రయ్య నామినేషన్‌కు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు.

విశాలాంధ్ర-కోడుమూరు : ఇండియా కూటమి బలపరుస్తున్న పత్తికొండ నియోజకవర్గం సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి రామచంద్రయ్య 22న సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నరని,నామినేషన్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్పలు కోరారు.ఆదివారం సీపీఐ భవనంలో సీపీఐ మండల కార్యదర్శి బి రాజు అధ్యక్షతన మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.ఎన్ రసూల్,ఎస్ మునెప్పలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడ్డ పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధికి అధికార వైసీపీ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు చేసింది ఏమీ లేదన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే మోసపూరితపు వాగ్దానాలతో ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తున్నారని, వైసీపీ- తెలుగు దేశం పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. నిరంతరం పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా ఉద్యమాలు చేపట్టే రైతు ఉద్యమ నాయకుడు పి రామచంద్రయ్యను అఖండమైన మెజారిటీతో గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఏర్పడిందని, రామచంద్రయ్య గెలుపు పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అన్నారు. పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,రైతు ఆత్మహత్యలు నివారించాలని కామ్రేడ్ పి.రామచంద్రయ్య నాయకత్వంలో అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాయలసీమకు కృష్ణా జలాలు మళ్ళించాలని సుదీర్ఘ పోరాటం చేసిన ఫలితంగా నేడు పత్తికొండకు హంద్రీనీవా జలాలు రావడం జరిగిందన్నారు. హంద్రీనీవా జలాల ద్వారా జిల్లాలో 106 చెరువులకు నీళ్ల నింపాలని, కుడి ఎడమ కాలువ పనులను పూర్తి చేసి,పంటపొలాలకు సాగునీరు కోసం చట్టసభల్లో కమ్యూనిస్టులు కృషి చేస్తార

న్నారు.సోమవారం జరిగే నామినేషన్ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గం ఇండియా కూటమి సీపీఐ అభ్యర్థి పి రామచంద్రయ్య నామినేషన్ కార్యక్రమానికి కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ తో పాటు ముఖ్య అతిథిగా సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ హాజరవుతారన్నారు.సోమవారం ఉదయం 10 గంటలకు ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ఇండియా కూటమి పార్టీల శ్రేణులతో భారీ ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు.నాలుగు మండలాల సీపీఐ,సీపీఎం,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఆటో మధు,మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు దుల్ల భాస్కర్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి,రుక్మాంగద రెడ్డి, సులోచనమ్మ,వర్కురు రాముడు, హమాలి సంఘం నాయకులు బజారి, తిమ్మప్ప, సాగర్, సీపీఐ,ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యాలి లింగేశ్వర విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-హొళగుంద : చిన్న హ్యట గ్రామ పంచాయితీకి మజరా గ్రామమైన బొమ్మ గుండనహళ్లిలో ఆదివారం కురువ కులస్తుల ఆరాధ్య దైవమైన అయ్యాలి లింగేశ్వర స్వామి పట్టదా దేవుడు కార్యక్రమంతో పాటు విగ్రహ ప్రతిష్ఠ ఆదివారం జరిగింది. అయ్యాలి లింగేశ్వర బొల్లారేశ్వర, ఉత్తనూరేశ్వర, గర్జిలింగేశ్వరలతో పాటు ఆయా గ్రామాల నుండి తరలివచ్చిన 21 విగ్రహాలను బీరప్ప ఋలు, ఏడుతాళాలు 101 ముత్తైదువుల కలశాలతో పురవీధుల గుండా ఊరేగించారు. గంగమ్మపూజ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.వార్డు మెంబర్ మైలారి, కురువ సంఘం నాయకులు మారేశ్, పరమేష్, వీరేష్, మందే భీమన్న, మందే హనుమన్న, కాంగ్రెస్ నాయకుడు డిఎస్ భాష, సర్పంచ్ డి.ఎస్ హేసానుల ఎంపిటిసి శివన్న ప్రజలు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర-చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గంలో వైసీపీలోకి వలసలు పర్వం కొనసాగుతూనే ఉందని ఆ పార్టీ అభ్యర్థి వీరుపాక్షి పేర్కొ న్నారు. ఆదివారం మం డల కేంద్రమైనలోని ని యోజకవర్గ అభ్యర్థి విరుపాక్షి స్వగృహంలో టీడీపీ నుండి వైసీపీలోకి వలసలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి విరుపాక్షి మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అం దించిన సంక్షేమ ఫలాలకు ఆకర్షితులై మండలంలోని తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. హాలహర్వి మండలం నుండి 50 కుటుంబాలకు వైసీపీ కండువాలను వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించడం జరిగిందన్నారు

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర-పెద్దకడబూరు: మండల కేంద్రమైన పెద్దకడబూరులో తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచు రామాంజనేయులు తెలిపారు. ఆదివారం ఎస్సీ కాలనీలో 1,5 వార్డుల్లో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పైపులైను పనులు ప్రారంభంచామన్నారు. ఒకటో వార్డులో పైపులైన్లు పూర్తిగా దెబ్బతినడం తో నీటి సమస్యకు పరిష్కారం దిశగా కొతపైపులైను పనులు ప్రారంభంచినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఫారం అందుకున్న ఇంతియాజ్

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవసరమైన బిఫారంను ఆదివారం వైసీపీరీజనల్ కో-ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి చేతుల మీదుగా అందుకున్న వైసీపీ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎ.ఎం.డి. ఇంతియాజ్ అందుకున్నారు. ఈకార్యక్రమంలో కర్నూలు జిల్లా డిప్యూటీ రీజినల్ కో-ఆర్డినేటర్ ఎస్వీమోహన్ రెడ్డి, వైసీపీ కర్నూలు పార్లమెంటు అభ్యర్థి బి.ఎల్లా రామయ్య, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు సత్య నారాయణమ్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం కోసం రైతుల ఆరాటం

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలో రబి సీజన్లో పండించిన వరిగడ్డి పశు గ్రాసం కోసం రైతన్నలు ఆరాటం పడుతున్నారు తుంగభద్ర డ్యాంలో నీటిని లభ్యత లేనం దున తుంగభద్ర బోర్డు అధికారులు ఎల్ ఎల్సీ దిగువ కాలువకు నీటిని నిలిపి వేయడంతో రబి పంట వండక రైతులు స్వస్తిపలికారు. బోరు, బావులు, వేదవతినది తీర ప్రాంతాల్లో పండించిన వరి గడ్డికి డిమాండ్ పెరిగింది పశువుల కోసం రైతన్నలు వరిగడ్డిని ఎకరా రూ.2,500 లు ప్రకారంగా కొనుగోలు చేసి ట్రాక్టర్లు, ఎద్దుల బండి ల సాయంతో గ్రామాలకు తరలిస్తున్నారు. వరిగడ్డి కి డిమాండ్ పెరగడమే కాక దొరకడం కష్టంగా ఉన్నదని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోరుబావుల కింద పండించిన జొన్నసొప్ప, కొర్ర గడ్డి, సజ్జసొప్ప, మొక్కజొన్న సొప్పలను రైతులు వాహనాల ద్వారా తర లిస్తున్నారు వరిగడ్డి కొరత, కూలీల వేతనాలు పెరగడంతో పశుగ్రాసం కొనాలంటే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపో యారు. రబి సీజన్లో ఎల్ఎల్సీ దిగువ కాలువకు నీరు ఉంటే వరిగడ్డి సమస్య ఏర్పడేది కాదని రైతన్నలు పేర్కొన్నారు. వరిగడ్డిని కర్ణాటక రాష్ట్రాల నుండి రైతులు కొనుగోలు చేసి తరలిస్తున్నారు.

టీవీ టెక్నీషియన్ యూనియన్ వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : కర్నూలు నగరంలోని ఎస్వీ కాంప్లెక్స్ నందు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన టీవీ టెక్నీషియన్ యూనియన్ సభ్యులు కర్నూలు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే ఎ.ఎం.డి. ఇంతియాజ్‌కి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని కచ్చితంగా మిమ్ములను గెలిపించు కొనేందుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

ఏపీ మోడల్ స్కూల్ సీట్లకు విద్యార్థుల పోటీ

విశాలాంధ్ర -గోనెగండ్ల: ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశాలకు ఆదివారం ప్రవేశ పరీక్ష ప్రశాం తంగా ముగిసిందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షాహినా పర్వీన్ అన్నారు.మండల పరిధి లోని గాజు దిన్నె ప్రాజెక్టు మోడల్ స్కూల్ నందు 80 సీట్లు గాను 412 మంది విద్యార్థులు దరఖాస్తు లు చేసుకోగా..17మంది విద్యార్థులు పరీక్షకు గైర్హా జరయ్యారని ప్రిన్సిపాల్ షాహినా పర్వీన్ తెలిపారు.ఆదర్శ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బృందం ప్రత్యేక శ్రద్ధ వహించడంతో ఈ సంవత్సరం 93% ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు సాధించడం ఈ పాఠశాల ప్రత్యేకతన్నారు. దీంతో ప్రవేశాల కొరకు భారీగా పోటీ నెలకొందన్నారు.

నిబద్ధత గల కమ్యూనిస్టు నాయకులు పుప్పాల దొడ్డి బండమీద వెంకటేశ్వర్లు

23న 40 వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం

విశాలాంధ్ర-కర్నూలు:
వ్యాస కర్త: బి.సురేంద్రకుమార్
సీపీఐ జిల్లా సమితి సభ్యులు
పత్తికొండ.కర్నూలు జిల్లా.

నిబద్ధత గల కమ్యూనిస్టు నాయకులు పుప్పాల దొడ్డి బండమీద వెంకటేశ్వర్లు. కమ్యూనిస్టు విలువలకూ, త్యాగానికి, ఆదర్శాలకూ, నిలువెత్తు నిదర్శనం ఆయన విప్లవ రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పేద ప్రజలే ఊపిరిగా శ్వాసించి, జీవితమంతా పీడిత ప్రజల విముక్తి కోసమే పరితపించి జనం మదిలో తమ కష్టల్లో పాలుపంచుకొనే ధ్రువతారగా నిలిచి వెలిగారు. తన జీవన గమనంలో జనమే తప్ప వ్యక్తిగతం లేని అలుపెరగని కమ్యూనిస్టు ఎర్ర సూరీడాయన. భూస్వాములు, పెత్తందార్లు కు సింహస్వప్నం పేద ప్రజల గుండెల్లో ఓ నమ్మకం తమకు కష్టం వస్తే వెంకటేశ్వర్లు ఉన్నాడనే ఓ ధైర్యం. ఉమ్మడి కర్నూలు జిల్లా లోని పూర్వపు పత్తికొండ తాలూకా పూర్వపు కారుమంచి పిర్క (ప్రస్తుతం ఆస్పరి మండలం, ఆలూరు నియోజకవర్గం). పుప్పాలదొడ్డి గ్రామంలో పక్కీరప్ప, నాగమ్మ దంపతులకు జన్మించారు.ఆయన 5 వ తరగతి వరకు వారి అమ్మ గారి గ్రామమైన అలారుదిన్నేలో, 6 ,7 తరగతులు మండల కేంద్రమైన దేవనకొండ లో చదువుకున్నరు.పుప్పాల దొడ్డి ఓ చిన్న కుగ్రామం. కైరుప్పల,పుప్పాలదొడ్డి, చెన్నంపల్లి గ్రామాలు కలసి కైరుప్పల గ్రామ పంచాయతీ. కైరుప్పల చాల పెద్దగ్రామం ఆ గ్రామంలో రెడ్డి, కరణములు ఆధిపత్యం ఉండేది.ఆ గ్రామంలో పది కుటుంబాల భూ స్వాములు, పెత్తందార్లు కు వేలాది ఎకరాల భూమి ఉండేది. వర్షం వస్తే ఆ మూడు గ్రామాల్లో ని రైతులు,కూలీలు భూస్వాములు,పెత్తందార్ల పొలాలులో మొదట విత్తనం వేయాలి. మాపొలాల్లో విత్తనం వేసుకోవాలి పదును పోతుంది అని రైతులు,కూలీలు తమగోడు వెళ్లబోసుకున్న అలా కుదరదని తమ పొలాల్లో విత్తనం పూర్తి కవలసిందెనని హుకుంలు జరిచేసేవారు.ఇది సహించలేని వెంకటేశ్వర్లు రైతులతో,కూలీలతో దండు కట్టి భూస్వాములు, పెత్తందార్ల పొలాల్లో వెట్టిచాకిరి చేయరని రైతులకు ఎర్రజెండా అండగా ఉంటుందని భూస్వాములు, పెత్తందార్లు తో తెగేసి చెప్పారు. అందుకు ఆగ్రహించిన భూస్వాములు,పెత్తందార్ల కుటుంబాలు వెంకటేశ్వర్లు అడ్డు తొలగించు కోవాలని పోలీసుల సహకారంతో అక్రమ కేసులు బనాయించడం మొదలు పెట్టారు. 42 సంవత్సరాల వయసులోనే భూస్వాములు, పెత్తందార్లు చేతుల్లో హత్యకు గురైన కమ్యూనిస్టు యోధుడు పుప్పాల దొడ్డి బండమీది వెంకటేశ్వర్లు.ఆయనను 23.04.1984 న కైరుప్పల గ్రామంలో భూస్వాములు, పెత్తందార్లు (వర్గశత్రువులు) హత్యాచేశారు.1960-80 వ దశకంలో కారుమంచి పిర్క ప్రాంతంలో భూస్వాములు, పెత్తందార్లు పేద ప్రజలు పట్ల చాలా దుర్మారంగా ప్రవర్తించే వారు. అది సయించలేని వెంకటేశ్వర్లు ఎర్రజెండా చేతబట్టి అ ప్రాంతంలో పేద ప్రజల ను ఐక్యం చేశారు. కైరుప్పల గ్రామంలో చిక్క ఈరన్న, బొంత్రోతు నరసమ్మ, టీచర్ సుల్లన్న, బిల్లేకల్లు గ్రామంలో తెలుగు బాలన్న,హరిజన బీమన్న, వలగొండ గ్రామంలో కొండమీద సంజన్న, డి.కోటకొండంలో దుబ్బు రాముడు, ములుగుందంలో దస్తగిరి,దొడగొండలో నల్లన్న, బైలు పత్తికొండలో తిక్కయ్యలతో కలసి కమ్యూనిస్టు పార్టీని కారుమంచి పిర్కలో రూపకల్పన చేశారు. వెంకటేశ్వర్లు కమ్యూనిస్టు పార్టీలో సభ్యులు కాక ముందు అ ప్రాంతంలో భూస్వాములు, పెత్తందార్లు పేదలపై చేసే అన్యాయలను, అక్రమాలను ఎదిరించాడు, ఇది తప్పు అని భూస్వాములు ను,పెత్తందార్లను ముక్కుసూటిగా సూటిగా ప్రశ్నించారు.వెంకటేశ్వర్లు ప్రశ్నించాడాన్ని జీర్ణించుకోలేని భూస్వాములు దేవనకొండ పోలీసు స్టేషన్‌లో వెంకటేశ్వర్లు పై అక్రమ కేసు బనాయించారు.వెంకటేశ్వర్లును అరెస్టు చేయడానికి అప్పటి దేవనకొండ ఎస్సై రోషన్ పుప్పాలదొడ్డి గ్రామానికి వెళ్లారు.నేను ఏ తప్పు చేయలేదు ఇది అక్రమ కేసు అని వెంకటేశ్వర్లు ఎస్సైకి చెప్పారు అయినప్పటికీ ఎస్సై వినలేదు బలవంతంగా వెంకటేశ్వర్లును అరెస్టు చేయడానికి ప్రయత్నించారు. ఎస్సై పైన వెంకటేశ్వర్లు తిరగబడి ఎస్సైని క్రింద పడవేసి బాగా కొట్టి వెళ్ళిపోయారు. ఎస్సైపైన చేయి చేసుకుంటావా అని పోలీస్ డిపార్టుమెంటు చాలా సీరియస్ యాక్షన్ తీసుకోవాలని భావించింది.ఈ తరుణంలో వెంకటేశ్వర్లును వెతకసాగింది.ఆ సమయంలో వెంకటేశ్వర్లుకు దిక్కుతోచని స్థితిలో పత్తికొండ నియోజకవర్గంలోని పెద్ద పెద్ద రాజకీయ నాయకులను అందరిని కలసి ఎస్సైని కొట్టాను సాయం చేయాలని కోరారు.డిపార్టుమెంట్‌తో పెట్టుకుంటే సాయం చేయలేమని చెప్పి సాయం చేసేందుకు నిరాకరించారు. ఆ సమయంలో దిక్కుతోచక హొసూరు ప్రక్క నుంచి పత్తికొండలోకి వస్తుడగా పత్తికొండలోని కమ్యూనిస్టు పార్టీ నాయకులు డా. నాగప్ప ఇంటి దగ్గర అప్పటి కమ్యూనిస్టు పార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శి వై.స్వామిరెడ్డి,పత్తికొండ తాలూకా కార్యదర్శి చదువుల రామయ్య, నలక దొడ్డి బత్తిన అంజినేయులు, డా. నాగప్పలున్నారు.వారిలో నలకదొడ్డి బత్తిన అంజినేయులు వెంకటేశ్వర్లుకు వరుసకు మామ అవుతారు. ఏమి అల్లుడు ఎక్కడికి పోయింటివి అని వెంకటేశ్వర్లును బత్తిని అంజినేయులు పలకరించారు. అప్పుడు వెంకటేశ్వర్లు కైరుప్పల గ్రామ భూస్వాములు, పెత్తందార్లు నాపైన దేవనకొండ పోలీసు స్టేషన్‌లో అక్రమ కేసు పెట్టినారు. ఎస్సై అరెస్టు చేయడానికి వస్తే ఎస్సైని కొట్టినాను మామ అని నలకదొడ్డి బత్తిన అంజినేయులుకు వెంకటేశ్వర్లు చెప్పినాడు. ఆ సమయంలో పక్కనే ఉన్న వై. స్వామిరెడ్డి, శభాష్ అని వెంకటేశ్వర్లు మెడపైన చేయి వేసి భుజంతట్టిధైర్యం చెప్పి నీకు మేం ఉన్నామని బయపడద్దని చెప్పారు. వై.స్వామిరెడ్డి, చదువుల రామయ్యలు పత్తికొండ సీఐకి మాపార్టీ కార్యకర్తపై దేవనకొండ ఎస్సై అక్రమ కేసు బనాయించారని ఎస్సైపై పిర్యాదు చేశారు. దీంతో పత్తికొండ సి. ఐ. దేవనకొండ ఎస్సైని స్వామిరెడ్డి, చదువుల రామయ్య, వెంకటేశ్వర్లు సమక్షంలో తప్పుడు కేసు ఎందుకు పెట్టారని మందలించి వెంకటేశ్వర్లుకు దేవనకొండ ఎస్సైతో క్షమాపణ చెప్పించి రాజీ చేశారు. ఆ విధంగా వెంకటేశ్వర్లు నాటి నుంచి కమ్యూనిస్టు పార్టీ సభ్యులు అయ్యారు.

పత్తికొండ తాలూకా కేంద్రంలో ఉంటు పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటు పని చేసేవారు. ఆ రోజుల్లో పత్తికొండ తాలూకా తోపాటు ఆదోని, ఎమ్మిగనూరు, ఆస్పరి,గోనెగండ్ల, దేవనకొండ మండలలో కొన్ని గ్రామాలు పత్తికొండ తాలూకాలో కలసి ఉండేవి.దాంతో వెంకటేశ్వర్లు ప్రభావం పత్తికొండ తాలూకా తోపాటు ఆదోని, ఎమ్మిగనూరు,గోనెగండ్ల, దేవనకొండ,ఆస్పరి మండలాల్లో ఉండేది.ఆంధ్రప్రదేశ్ వ్యయసాయ కార్మిక సంఘం పత్తికొండ తాలూకా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు గా పనిచేశారు. ఆదోని కేంద్రంగా అప్పుడు ఉన్నటువంటి మిల్లులులో కమ్యూనిస్టు అంజి నేయులు, నగరడోన రామచంద్రరెడ్డి, ఓ. బాల నాగన్నలతో కలసి ఆదోని కేంద్రంగా వెంకటేశ్వర్లు పార్టీ కార్యక్రమల్లో పాల్గొన్నారు. కార్మికుల పక్షాన ఆందోళనలు చేశారు. ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో అదోనిలో ఏఐటీయూసీ విజయం కోసం పనిచేశారు.కారుమంచి పిర్క గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీ సమావేశాలు ఏర్పాటు చేసి,ఆ సమావేశాలకు స్వామిరెడ్డి, చదువుల రామయ్య,రాంకొండ కారన్న పి.రామచంద్రయ్యలను ఆహ్వానించి ప్రజలను చైతన్యం చేశారు. కారుమంచి పిర్కలో కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలను చూసి భూస్వాములు, పెత్తందార్లు ఓర్వలేక పోయాయరు. వెంకటేశ్వర్లు పేదల చేతికి ఎర్రజెండా పట్టించి భూస్వాములు, పెత్తందార్లుపై తిరుగుబాటు నేర్పారు. భూస్వాములు,పెత్తందార్లు వెంకటేశ్వర్లును ఇబ్బంది పెట్టాలని తిరిగి పోలీసుల సాయంతో కైరుప్పలలో ఆర్ మధుసూదనరెడ్డి (పెద్దరెడ్డి)వామి కాల్చదని అక్రమ కేసులు బనాయించారు. అక్రమ నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి పత్తికొండ కోర్టులో రిమాండ్‌కు పెట్టి పత్తికొండ సబ్ జైల్‌కు పంపారు.ఈ నేపథ్యలో భూస్వాములు, పెత్తందార్లు వెంకటేశ్వర్లు తరుపున పత్తికొండ లోని న్యాయవాదులు ఎవరు వాదించరాదు, బెయిల్ దరఖాస్తు వేయకూడదని భూస్వాములు, పెత్తందారు పత్తికొండలోని న్యాయవాదులందరి ఇండ్లకు వెళ్లి చెప్పారు.దాంతో పత్తికొండ న్యాయవాదులు వెంకటేశ్వర్లు తరుపున బెయిల్ పిటిషన్ వేయదానికి,కేసు వాదించడానికి న్యాయవాదులు ఎవరు ముందుకు రాలేదు.ఈ నేపథ్యంలో చదువుల రామయ్య,రాంకొండ కారన్న, డాక్టరు నాగప్ప, ప్రస్తుతమున్న పి. రామచంద్రయ్యలు పత్తికొండలోని ఏ.వెంకటేశ్వరరావు (బ్రాహ్మణ) అనే న్యాయవాది తో మాట్లాడి వెంకటేశ్వర్లు కేసు వాదించాలని ఆడిగినరు. ఆయన ద్వారా బెయిల్ పిటిషన్ దాఖలు చేయించి వెంకటేశ్వర్లు ను బెయిల్‌పై విడిపించారు. ఆసమయంలో వెంకటేశ్వర్లు 20 రోజులు పత్తికొండ సబ్ జైల్ లో జైల్ జీవితం గడిపారు. వెంకటేశ్వర్లు పత్తికొండ సబ్ జైల్ నుండి బెయిల్ పై బయటికి వచ్చిన తరువాత విస్తృతంగా పార్టీని విస్తరించేందుకు కాలినడకన గ్రామగ్రామాన తిరుగుతూ పేదప్రజలను చైతన్యం చేస్తు మీకు అండగా కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని ధైర్యం చెప్పుతూ ప్రజలు హృదయాల్లో ఒక నమ్మకంగా నిలిచారు. ఈ విషయాలు భూస్వాములు, పెత్తందార్లకు మింగుడు పడలేదు. ఎలాగైనా వెంకటేశ్వర్లును అంతం చేయాలని కుట్ర పన్నారు.అందులో భాగంగా క్షుద్రపూజాలు చేసే పెద్దేటి గోల్లోళ్లను పిలిపించి వారి ద్వారా క్షుద్ర పూజాలు (చేతబడి) చేసి చంపాలని పుప్పాల దొడ్డి గ్రామ మరెమ్మ దేవాలయం దగ్గర రాత్రి సమయంలో క్షుద్ర పూజాలు చేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంకటేశ్వర్లుకు సమాచారం ఇవ్వగా గ్రామస్తులతో కలసి వెంకటేశ్వర్లు క్షుద్ర పూజాలు చేసే పెద్దేటి గోల్లోళ్లను చుట్టు ముట్టి పట్టుకొని బంధించరు.చేతబడి ఎవరు చేయమన్నారని వారి ద్వారా తెలుసుకున్నరు. క్షమించమని తప్పు అయిందని అడిగిన పెద్దేటి గోల్లోళ్లను (క్షుద్ర పూజలు చేసేవారిని) భవిష్యత్ లో ఈలాంటి క్షుద్ర పూజలు ఎక్కడ చేయరాదని హెచ్చరించి క్షమించి వదిలి పెట్టారు.

భూస్వాములు, పెత్తందార్లు పన్నే కుట్రల నేపథ్యంలో ఆర్థికంగా ఇబ్బంది పడ్డ వెంకటేశ్వర్లు తన అమ్మకు ఆమె పుట్టింటి వారు పసుపు-కుంకమ క్రింద ఇచ్చిన 12 ఎకరాలు పొలం ఒకే ప్లాట్ (పుప్పాలదొడ్డికి అతిదగ్గరగా అలరుదిన్నె రాస్తాలోని పొలం)ను విక్రయించి పార్టీ కోసం పని చేశారు. ఇవేమి లెక్కచేయక వెంకటేశ్వర్లు పేద ప్రజల ఎదుర్కొంటున్నా సమస్యలపై దృష్టిపెట్టి,పేద ప్రజలకు నోట్లో నాలుకగా వారికి ఏ సమస్య వచ్చిన మీకు నేనున్నాను అని ధైర్యం చెపుతూ పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు వారి సమస్యలు పరిష్కరానికి పాటుపడ్డారు. దిన దినంగా భూస్వాములు, పెత్తందార్లు ఆగడాలకు అడ్డుకట్ట పడుతూ వచ్చింది. ఇది సహించలేని భూస్వాములు, పెత్తందార్లు ఓ పతకం ప్రకారం వెంకటేశ్వర్లు ను హత్య చేయాలని సంకల్పించి ఢీ అంటే ఢీ అనే ధైర్యం, దమ్ములేక ఓపెళ్లి సంబంధం మాట్లాడడం కోసం కైరుప్పలకు వెళ్లిన వెంకటేశ్వర్లుపై ఆర్.ఎం.పి. వైద్యుడి సాయంతో దొడ్డిదారిన విషంసూది (పాయిజన్ ఇంజనక్షన్) వేసి శరీరం అంతా కోమాలోకి వెళ్లిన తరువాత (మనిషికి ధ్యాస లేని సమయంలో) బంధించి దారుణంగా హత్య చేశారు.

ఇప్పటికి 40 సంవత్సరాలు అయినప్పటికి వెంకటేశ్వర్లును ఈ ప్రాంత ప్రజలు మరసిపోలేదు. పార్టీ పట్ల వెంకటేశ్వర్లుకు ఎంత నిబద్ధత అంటే పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశంకు రావాలని అప్పటి సీపీఐజిల్లా కార్యదర్శి వై.స్వామిరెడ్డి లెటర్ పంపితే ఓ సమావేశానికి హాజరుకాలేదు. సమావేశానికి హాజరు కానందుకు అప్పటి జిల్లా కార్యదర్శి స్వామిరెడ్డి క్రమ శిక్షణ చర్యల కింద వచ్చె సమావేశానికి రాకుంటే కౌన్సిల్ నుండి తొలగిస్తామని నోటీసులిచ్చారు. వచ్చే జిల్లా సమితి సమావేశానికి హాజరుకావాలని పట్టుదలతో చార్జీలకు డబ్బులు లేకపోవడంతో పుప్పాలదొడ్డి నుండి భోజనం సద్ది కట్టుకొని 100 కిలోమీటర్లు దూరంలోని కర్నూలు నగరానికి కాలినడకన పోయి తెల్లవారుజామున కర్నూలు చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న అప్పటి సీపీఐ జిల్లా కార్యదర్శి వై.స్వామిరెడ్డి,రాష్ట్ర నాయకత్వం కర్నూలు జిల్లా సీపీఐ కౌన్సిల్ సమావేశాల్లో ప్రశంసించే వారట. వెంకటేశ్వర్లు ప్రజానాట్యమండలి కళాకారులు కూడా పాటలు, పద్యాలు చాలా బాగా పడేవారు. అప్పటి రాష్ట్ర పార్టీ నాయకులు వెంకటేశ్వర్లుతో "కోర మీసం దువ్వరా-కూలివడా" అనే పాటను ప్రత్యేకంగా పాడించు కొని వినే వారట.తాను నమ్మిన సిద్ధాంతం పట్ల దృఢమైన విశ్వసం, చిత్తశుద్ధి, నిస్వార్థ జీవితమే ఆదర్శంగా తీసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లారు. ఆయన ఆశయ సాధన కోసం అంకితభావంతో పని చేస్తూ ముందుకు సాగడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి. ఆయన హత్య గావింపపడి 40 సంవత్సరాలు అయిన శారీరకంగా మన మధ్య లేకపోయిన నేటికి ప్రజల హృదయాల్లో భౌతికంగా బ్రతికే వున్నారు. ఈనెల 23 న ఆయన 40 వ వర్ధంతిని సభను జరుపుకుంటున్న సందర్భంగా ఈ ప్రత్యేక కథనం.

బీసీ ముద్దుబిడ్డ రాఘవేంద్రరెడ్డికి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర-పెద్దకడబూరు: మండలంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి తరుపున టిడిపి నేతలు ఇంటింటి ప్రచారంలో దూసుకోపోతున్నారు. ఆదివారం మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సోదరుడు యువనేత రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు, టీడీపీ నాయకులు హనుమంతరెడ్డి, సంజీవయ్య, ఈరప్ప నాయుడు, మాలపల్లి లక్ష్మన్న, సత్యగౌడ్, రామలింగ, రంగన్న, నరసయ్య, జయరాజు, ప్రతి ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీల గురించి వివరించి టిడిపికి ఓటు వేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వాతాతలకు 4 వేల రూపాయలు పింఛన్ ఇస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి టిడిపి నాయకులపై అక్రమంగా కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. వైసీపీని ఇంటికి పంపించి టీడీపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. మీ బిడ్డ రాఘవేంద్రరెడ్డికి మంత్రాలయం ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వాలని, రాఘవేంద్రరెడ్డి మీకు సేవకుడిగా పని చేస్తారని తెలిపారు. బీసీలందరూ ఐక్యంగా టీడీపీ విజయానికి కృషి చేయాలని, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ఓటమి రుచి చూపిద్దామని హితవు పలికారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న మాజీ సర్పంచు జయన్న

హెచ్ మురవణికి చెందిన వైసీపీ నాయకులు, మాజీ సర్పంచ్ జయన్న వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. జయన్నకు టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. మంత్రాలయం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా మొదటిసారిగా బీసీల ముద్దుబిడ్డ రాఘవేంద్రరెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబు ఎమ్మెల్యే టికెట్ కేటాయించడంతో రాఘవేంద్రరెడ్డి విజయానికి కృషి చేయాలని వైసీపీని వీడి టీడీపీలోకి వెళ్లినట్లు మాజీ సర్పంచ్ జయన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జనార్ధన్, మహబూబ్ బాషా, లాజర్, దేవదాసు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు,సోమవారం 22, ఏప్రిల్ 2024

వైసీపీ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర-క్రిష్ణగిరి: సంక్షేమ పథకాలు ఇవ్వడం ప్రతిపక్షాలకు సాధ్యం కాదని కేవలం వైకాపా ప్రభుత్వానికి అది సాధ్యమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తొగర్చేడు, క్రిష్ణగిరి గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపి పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 5 సంవత్సరాలు దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేసి కొనసాగించిన ఘనత ఆయనదేనని ఆమె కొనియాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ తోనే సాధ్యమని అది ఎవరికి సాధ్యం కానిదిని ఆమె అన్నారు. టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు అబద్ధాల మాటలతో ప్రజల్ని మరోసారి మోసం చేస్తున్నాడని ఆమె విమర్శించారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి , జడ్పీటిసి సుభాషిని మండల కన్వీనర్ వెంకటరాముడు, సొసైటీ అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, బోయ దస్తగిరి, రామచంద్రుడు, జయరాంరెడ్డి, బాలమద్ది, హుస్సేన్ సాహెబ్, నారాయణ, తిరుపాలు, రమణయ్య, నక్కశాలు, లక్కసాగరం రాముడు, మధుసూదన్ నాయుడు, తలారి శంకరయ్య, ఎంపీటీసీ భర్త సుంకన్న వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

22 లోగా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి- జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో- కర్నూలు : పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన పిఓ, ఎపిఓలు ఈనెల 22వ తేదిలోపు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులను జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అదేశించారు. ఆదివారం పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై రిటర్నింగ్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు, తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ వినియోగం పై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నూతనంగా జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న వారి దరఖాస్తులను ఏప్రిల్ 28వ తేదిలోపు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ద్వారా సేకరించి విజయవాడకి పంపిస్తామన్నారు.. మే 2వ తేదిన విజయవాడకు అన్ని జిల్లాల వారు రావడం జరుగుతుందని, అక్కడ దరఖాస్తులను ఎక్స్చేంజ్ చేసుకోవడం భాగంగా మన జిల్లా దరఖాస్తులను ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఇందుకు సంబంధించి ప్రింటింగ్ పూర్తి అయిన అన్ఫోల్డ్ పోస్టల్ బ్యాలెట్లను వెనక్కు తీసుకొని వచ్చి ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద సంబంధిత ఉద్యోగుల తో ఓటు వేయించడం జరుగుతుందన్నారు..ఓటు వేసిన తర్వాత మళ్లీ మే 10వ తేదిన విజయవాడకు వెళ్లి ఏ జిల్లాకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లను ఆ జిల్లాల కౌంటర్స్ లో ఇచ్చి, అక్కడ మన జిల్లాకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లు తీసుకొని వచ్చి నియోజకవర్గాల వారీగా విభజించి పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తుల కోసం వారి ఓటు ఉన్న నియోజకవర్గంలో ఫెసిలిటేషన్ ఏర్పాటు చేస్తామని అక్కడే వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. మే 3వ తేదిలోపు ఈవీఎం ల కమీషనింగ్ పూర్తి చేయాలన్నారు. 8వ తేది నాటికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా అత్యవసర సర్వీసుల్లో ఉన్న వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు.. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఓటర్ కు ఎస్ఎంఎస్ ద్వారా వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇంకా ఎవరైనా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చెయ్యకపోతే 22వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 17వేల పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయని, అందులో రెండు వేలు బయట జిల్లాల నుండి రావడం జరిగిందన్నారు. అదే విధంగా నియోజకవర్గాల వారీగా ఫెసిలిటేషన్ కేంద్రం, ట్రైనింగ్ ఎక్కడ ఇస్తున్నారన్న వివరాలను తెలియజేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వడానికి, తిరిగి తీసుకువచ్చేందుకు సిబ్బందికి విధులు కేటాయించాలని డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. హెూమ్ ఓటింగ్ కు సంబంధించి 22వ తేది చివరి తేదీ కాబట్టి అందుకు తగినట్లుగా వారి నుంచి అంగీకారం తీసుకొని రేపటి లోపు పూర్తి చేయాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.టెలీ కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర-చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గంలో వైసీపీలోకి వలసలు పర్వం కొనసాగు తూనే ఉందని ఆ పార్టీ అభ్యర్థి వీరుపాక్షి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైనలోని ని యోజకవర్గ అభ్యర్థి విరుపాక్షి స్వగృహంలో టీడీపీ నుండి వైసీపీలోకి వలసలు కొనసాగాయి. ఈసందర్భంగా ఆలూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి విరుపాక్షి మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలకు ఆకర్షిణీతులై మండలంలోని తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. హోలహర్వి మండలం నుండి 50 కుటుంబాలకు వైసీపీ కండువాలను వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించడం జరిగిందన్నారు. పార్టీలకు చేరిన వారిలో మోకా మారుతి, మరలింగ, శేఖర్ , ఉపేంద్ర, కృష్ణ లింగప్ప గాదిలింగ హుస్సేన్ సాబ్ మల్లప్ప చిన్న గాది, అన్నమయ్య, రామాంజిని, ఎల్లప్ప, అమరేష్, చిన్న రంగన్న తదితరులను పార్టీలోకి ఆహ్వానించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తాం

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో తాగునీటి సమస్య పరిష్కరించకుండా నియంత వైఖరితో పాలనతో ప్రజా వ్యతిరేక పాలనా సాగించ్చిందని కూటమి

అధికారం చేపట్టిన తక్షణమే తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తామని కూటమి శాసనసభ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి భరోసా ఇచ్చారు.ఆదివారం మండలంలోని దొడ్డనగేరిలో ఎలక్షన్ క్యాంపియన్ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సారథ్యంలో ముమ్మరంగా నిర్వహించారు.ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి 3 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ తాగునీటి సమస్య పరిష్కరించడంలో నిర్లక్ష్యానికి గురయ్యారు అన్నారు. రామ్‌జల చెరువు ద్వారా పట్టణానికి తాగునీటి సమస్య పరిష్కరించే విధంగా, టూరిస్ట్ హబ్ గా మార్చి తీరుస్తానని తెలియజేశారు. నియోజకవర్గం 30 ఏళ్లుగా అభివృద్ధిలో వెనుకబడి ఉందని ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే అభ్యర్థికి కమలం పువ్వు ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మల్లప్ప,టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, గుడిసి కృష్ణమ్మ,దేవేంద్రప్ప,సోమశేఖర్ రెడ్డి,సర్పంచ్ పార్వతమ్మ,సీనియర్ నాయకులు శివప్ప తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వీడి వైసీపీలోకి

విశాలాంధ్ర -మంత్రాలయం: మండల పరిధిలోని మాలపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, రాఘువేణమ్మల ఆధ్వర్యంలో మాలపల్లి, సౌళ్లహాళి,

వి.తిమ్మాపురం గ్రామాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు తమ అనుచరులతో దాదాపు 120 కుటుంబాలు ఆదివారం టీడీపీని వీడి వైసీపీలో చేరారు. పార్టీలోకి చేరిన నాయకులు, కార్యకర్తలకు టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి వైఎస్సార్సీపీ నేత లు జి. భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి, రాఘువేణమ్మ దంపతులు మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఫ్యాన్‌గుర్తు కు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం..

విశాలాంధ్ర-వెల్దుర్తి: సంక్షేమ పాలన కొనసా గాలంటే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే తనయుడు రామ మోహన్ రెడ్డి మండలపరిధిలోని సిద్ధన గట్టుగ్రామంలో ఆదివారంఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఐదేళ్ల పాలనలో పారదర్శకంగాసంక్షేమ పథకాలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో, రవీంద్రనాథ్ రెడ్డి, సమీర్ కుమార్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, కొత్తూరు వెంకటేశ్వర్ రెడ్డి, గట్టు ఆరిఫ్ కాపురం శంకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, రామళ్లకోట రాధాకృష్ణారెడ్డి, మాలిక్ భాషా, వైసిపి నేతలు పాల్గొన్నారు ముని, నర్సాపురం కృష్ణారెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కోటపాడులో ప్రచారంలో జగత్ విఖ్యాత రెడ్డి

విశాలాంధ్ర-శిరివెళ్ల : మండల పరిదిలిని కోటపాడులో టీడీపీ యువనేత భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి తన సోదరి ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ గెలువు కోసం ఎన్నికల ప్రచారం కోటపాడు గ్రామానికి విచ్చేసిన భూమా జగత్ విద్యార్థికి మాజీ సర్పంచ్ శకుంతలమ్మ శేష

ఓబులరెడ్డి దంపతులు ఘన స్వాగతం పలికారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పథకాలు వివరిస్తూ ఆళ్లగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడిపి జనసేన ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

మహిళలకు ప్రకటించిన ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం నగదు జమ, గ్యాస్ సిలండర్లు, ఉచిత బస్సు ప్రయాణం మహాశక్తి కలలకు రెక్కలు,పథకాలపై గ్రామస్తులకు వివరిస్తు టిడిపికి మద్దతు తెలపాలని అభ్యర్థించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కష్టపడుతూ అఖిల ప్రియ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓబుల కొండారెడ్డి అనంతమ్మ నవీన్ కుమార్ రెడ్డి కేడం సుబ్బారావు, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి- ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం సలీంనగర్ లో వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డికి 35 వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సలీమ్ నగర్ వార్డు కౌన్సిలర్ చింపింగ్‌బాసిద్ నాయకులుఅదిల్, పైలెట్ గౌస్,మౌలాలి,ఖాన్, దాదా, జవిద్ ఫర్వతుల్ల అధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి మే 13న జరగబోవు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా శిల్పా రవి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఇలా ఉంటుందని తెలుగుదేశం నాయకులకు చూపించామన్నారు.గతంలో తెలుగుదేశం నాయకులు అభివృద్ధి అంటే పదవులు పొంది అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించకుండా జన్మభూమి కమిటీల జెబులు నింపారని ఆరోపించారు. ప్రజలు ఎవరు మంచి చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించి ఎన్నుకోవాలని ఆయన కోరారు. తెలుగుదేశం బిజెపి కూటమితో ఎన్నికలలో వస్తున్నారని, వారిని ముస్లిం మైనారిటి సోదరులు నిలదీయాలని కోరారు. చంద్రబాబు ఓట్ల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి మోసం మోసం చేస్తారని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ పర్సన్ మాబునిసా, డాక్టర్ రవికృష్ణ, రాష్ట్ర డైరెక్టర్లు చంద్రశేఖర్, సునీత అమృతరాజ్, శశికళ రెడ్డి, ఎస్ఎండి రఫీ, రత్నబాబు చౌదరి, నంద్యాల రెండో పట్టణ అధ్యక్షుడు పున్న శేషయ్య, జేసీఎస్ కన్వీనర్లు దాల్మిల్ అమీర్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలాముల్లా, వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ వీడి 50 కుటుంబాలు టీడీపీలోకి

విశాలాంధ్ర- ప్యాపిలి : మండల పరిధిలోని పిఆర్‌పల్లిలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్ వీరి సమక్షంలో పెద్ద నాగేశ్వరరావు, శ్రీనివాసులు, కురువ శ్రీరాములు, నాగరాజు, శంకర్ వీరితో పాటు 50 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరారు.ఈసందర్భంగా మాజీఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ మంత్రిబుగ్గన నాయకులను కార్యకర్తలను పట్టించు కోవడం లేదని మంత్రి అయిన తర్వాత ఆయన ఇప్పటివరకు గ్రామాలలో జరగలేదని ఏ గ్రామానికి పోయిన తాగునీటి సమస్య ప్రజలకు ఉందని కేవలం మేము వేసిన రోడ్లకు ఆయన తార వేసుకొని రోడ్లు వేశామని రోడ్లు పట్టుకొని తిరుగుతున్నారని గ్రామాల్లో కనిపిస్తే సమస్యలతో ప్రజలు నిలదీస్తారని ఆయన గ్రామాలకు రాకున్నారని అంతే కాకుండా మా లద్దగిరి గ్రామానికి బీటీ రోడ్డు వేసేందుకు 25 కోట్లు ప్రభుత్వం సాంక్షన్ చేస్తే నెల్లూరు కాంట్రాక్ట్ కు అప్పగిస్తే ఇక్కడ నాయకులు పర్సెంటేజీలు ఇచ్చి రోడ్డు మొదలు పెట్టాలని భయపడితే ఆయన రోడ్డు వేయకుండా పరారయ్యారని ఆమె అన్నారు. అంతేకాకుండా వైసిపి పార్టీ అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు ఆకాశాన్ని ఉంటాయని మధ్యతరగతి కుటుంబాల జీవనం చాలా ఇబ్బందులకు గురవుతున్నాయని ఆమె అన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య జటిలంగా ఉందని మేము అధికారంలోకి వస్తే గ్రామాల సమస్యలన్నీ తీరుస్తామని కావున మీరు రాబోవు ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి మా కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో పిఆర్.పల్లె నాయకులు నాగేశ్వరావు, శ్రీరాములు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన రాయపాడు వాసులు

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలంలో రాయపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం గోస్పాడు మండలంలోని రాయపాడు గ్రామంలో ఎమ్మెల్యే రవిచంద్ర కృష్ణని అత్యధిక మెసేజ్ గెలిపించాలని వీధి వీధినా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయపాడు,తేళ్లపూరి, కులూరు గ్రామాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైసీపీ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గతంలో చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసి ఒక్క మంచి సంక్షేమ పథకం కూడా ప్రజలకు అందించలేదని ఒక్కసారీ ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు ప్రవేశపెట్టి ఇచ్చిన ప్రతి పథకాన్ని 100% పూర్తి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు మీ అందరి ఆశీస్సులు మాపై ఉంచి ఆశీర్వదించాలనిప్రజలను కోరారు. నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి ఎన్నో పదవులు అనుభవించి ప్రజలకు ఒక మంచి పని కూడా చేయలేదని అప్పుడు చేయనిది ఇప్పుడు చేస్తానంటూ ప్రజల వద్దకు వస్తున్నారని ప్రజలు గమనించాలని కోరారు.వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రెండేళ్లు కరోనాతో పోరాడి ప్రజలకు అండగా నిల్చామని మిగతా మూడేళ్లలో ఎన్నడు జరగనంత అభివృద్ధి చేశామన్నారు మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

ప్రజలు కూడా మంచి చేస్తు న్న వారికి మీ సహాయ సహకారాలు అందించి నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే ఎంపీ అభ్య ర్థులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి పోటీ చేయు చున్నారని వారికి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

23న వైసీపీ అభ్యర్థి నామినేషన్‌కు పార్టీ శ్రేణులు తరలిరండి

విశాలాంధ్ర-హెూళగుంద: ఆలూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి భూసేని విరుపాక్షి 23నన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తారని నామినేషన్ కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు, ఎంపీటీసీ, జెడ్పిటిసి సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు వైయస్సార్, జగన్ అభిమానులు అధికసంఖ్యలో హాజరు కావాలని వైసీపీ నాయకుడు భూసేని శ్రీరాములు విజ్ఞప్తి చేశారు. వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలే ఆలూరు అసెంబ్లీ ఎమ్మెల్యేగా వైసీపీ అభ్యర్థి భూసేని విరుపాక్షిని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంఘం నాయకులు అత్యధిక మెజార్టీతోగెలిపించాలని కోరారు.టీడీపీ నాయకుడు చంద్రబాబు నాయుడు మాయమాటలను ఎవరు నమ్మరని వచ్చేదే జగన్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో వైసీపీ నాయకులు ఈసా, కోగిల తోట శేషప్ప, హనుమప్ప, మల్లయ్య ఎస్కే గిరి, ఎంపీటీసీ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో మండలం పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన చిన్న మద్దిలేటి,డి.మద్దిలేటియాదవ్, హనుమంతు రెడ్డి, దూది మద్దిలేటి, లాలల్‌భాష, అల్వకుండ దేవకర్ణ, చిన్నన్న, దేవర కొత్తూరు, దేవర సుబ్బారావు, కావేటి సుంకన్న, కావేటి బాలమద్ది, కావేటి వెంకటేశ్వర్లు, కావేటి శ్రీను, మేనగుత్తి సుధాకర్, దేవర మధు, దేవర సురేంద్ర, దేవర నరేంద్ర, తిమ్మాపురం రాజశేఖర్, తాసిల్ మనోజ్, దొరాసి మధు తదితర 35 కుటుంబాలు, పట్టణానికి చెందిన భూపాల్ నగరకు చెందిన పలువరు పార్టీలో చేరారు.

ప్రారంభమైన బీజేపీలోకి వలసలు

విశాలాంధ్ర-ఆదోని రూరల్: త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో భాగంగా టిడిపి, బిజెపి,జెఎస్పి పార్టీల పొత్తులో శాసనసభ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరికలు మొదలయ్యాయని చెప్పవచ్చు.ఆదివారం మండలంలోని నెట్టేకల్ గ్రామపంచాయతీకి చెందిన దాదాపు 60 కుటుంబాల వాల్మీకులు సీనియర్ జర్నలిస్ట్, రాజకీయ నేత వాల్మీకి దేవేంద్ర ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు.కూటమి బిజెపి శాసనసభ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి కండువా వేసి బిజెపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవేంద్ర మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వనికి ఐదు సంవత్సరాలు అవకాశం ఇస్తేనే ఎనలేని విధంగా దౌర్జన్యాలకు, దోపిడీలకు,అరాచకాలకు, భూకబ్జాలకు పాల్పడుతూ యావత్తు నియోజకవర్గం భయభ్రాంతులకు గురిచేసిందని ఆగ్రహ వ్యక్తం చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి ఇచ్చింది ప్రజలైతే నియంత వైఖరితో గ్రామస్థాయి ప్రజాప్రతినిధులతో పాటు పాలించడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు.నా ఇంటి ముందర పబ్లిక్ కొలై టాబ్ వేసుకుంటే తొలగించారని శాసనసభ్య అభ్యర్థి డాక్టర్ పార్థసారధి దృష్టికి తీసుకువెళ్లారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో నెట్టేకల్ గ్రామంలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని మండలంలోని అగ్రగామిగా వెనుకబడిన గ్రామంగా గుర్తింపు పొందుతుందన్నారు.నెట్టేక్కడ గ్రామ అభివృద్ధి చెందాలంటే డాక్టర్ పార్క్ సరితతోనే సాధ్యమని బిజెపి పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కూటమి శాసనసభ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని,కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. 22 రోజుల్లో ఎమ్మెల్యేగా గెలుపొందుతానని ప్రతి గడపకు త్రాగునీటి పైప్లైన్ వేయిస్తానని,రోడ్లు,డ్రైనేజీ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని వివరించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలు ఎవరు కూడా అధైర్య పడవద్దని కూటమి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బోయ ఆంజనేయ,హుస్సేన్,భీమన్న, రామాంజనేయులు, శ్రీనివాసులు,చిన్న రామాంజనేయులు పలువురు ఉన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర- ఎమ్మిగనూరు : పేదల సంక్షేమ మే జగన్న లక్ష్యమని ఎమ్మిగన్నూరు వైసీపీ అభ్యర్థి బుట్టా రేనుక అన్నారు. ఆదివారం పట్టణం లోని 14వవార్డ్ పెద్దకటికగేరి నుండి వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక ఆంధ్రప్రదేశ్ స్టేట్ వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్ ,వార్డ్ కౌన్సిలర్ ఖాసింబేగ్ , పార్టీ శ్రేణులతో కలిసిఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ మేలు చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశ్వీరదించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక విన్నవించారు. వ్యాపారులు, వృ ద్ధులు, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.కార్యక్రమంలో బుట్టా శివనీలకంఠ, వార్డు నాయకులు మహబూబ్‌బేగ్, ఖాదర్‌బేగ్, అబ్దుల్లా, హజరత్‌లు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-కోడుమూరు : గ్రామీణప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమమే జగన్న లక్ష్యమని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు వైసీపీ అభ్యర్థి డా.ఆదిమూలపు సతీష్‌లు అన్నారు. మండలంలోని ప్యాలకుర్తిలో ఆదివారంవైసీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, జడ్పీటిసి రఘునాథరెడ్డిలు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ మేలు చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశ్వీరదించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ మహిళలు,ప్రజలకు విన్నవించారు. గ్రామంలోని వ్యాపారులు,వృద్ధులు, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అనిఅడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రమేష్ నాయుడు,మాజీ ఎంపిటిసి సలీం, నాగభూషణంరెడ్డి, రామకృష్ణారెడ్డి, జుట్ల వెంకటేశ్వర్లు,డీలర్ వెంకటేశ్వరరెడ్డి, సర్వేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొడిగనూరులో వైసీపీకి భారీ షాక్

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని గొడిగనూరులో వైసీపీకి భారీషాక్ తగిలింది. ఆదివారం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, మల్లేశ్వరుడు, చక్రపాణి,శ్రీరామ రామకృష్ణ మహేష్‌లతోపాటు 30 కు

టుంబాలు టీడీపీలో చేరాయి. వీరికి ఆళ్లగడ్డ నియోజకవర్గ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై భూమా కుటుంబంపై నమ్మకంతో టిడిపిలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తూ వారికి అండగా ఉంటామన్నారు. ప్రజలందరూ వైసీపీ పాలనకు విసిగించిందని టిడిపికి అధికారంలోకి తీసుకువచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్‌అన్సర్ భాష మాజీ ఎంపీపీ మస్తాన్వల్లి,టిడిపి మైనార్టీ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, శేఖర్ రెడ్డి, ప్రతాపరెడ్డి,ముల్లా గఫార్, నాగూర్, కొలిమి మా భాష, సున్ని, తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపన సమాజ్ వాదీ పార్టీతోనే సాధ్యం

విశాలాంధ్ర-పాణ్యం: సమాజ్ వాదీ పార్టీ ఎస్పీ పాణ్యం నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పెరుగు శివకృష్ణ యాదవ్ పోటీ చేయనున్నారు. బహుజన, ప్రజా, యువజన ఉద్యమ నేత పెరుగు శివకృష్ణ యాదవ్ ను బలపరిచి యువజన ఎమ్మెల్యేగా చట్టసభల్లోకి పంపుదాం.. మన గళాన్ని వినిపిద్దాం.అన్న నినాదంతో ముందుకు సాగుతున్నారు. ఈసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సమాజ్‌వాదీ పార్టీ పోటీ చేస్తుందనీ, అందులో భాగంగానే పాణ్యం నియోజకవర్గం నుండి ఉద్యమాల ముద్దుబిడ్డ, బహుజనుల ఆశాకిరణం పెరుగు శివకృష్ణ యాదవ్ ను పాణ్యం అసెంబ్లీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున ప్రతి ఒక్కరూ శివకృష్ణ యాదవ్ కు ఓటువేసి ప్రతిఒక్కరూ గెలిపించి చట్టసభలలోనికి పంపిద్దామనీ సమాజ్ వాదీ పార్టీ రాయలసీమ జిల్లాల ఇంచార్జీ సిద్దపు పాండురంగ యాదవ్ పిలుపునిచ్చారు.ఆదివారం పాణ్యం మండల కేంద్రం కార్యాలయంలో సమాజ్ వాదీ పార్టీ నేతలు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సమాజ్ వాదీ పార్టీ పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పెరుగు శివకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు సేవచేసే వారినే చట్టసభల్లోకి పంపుదామని ఆయన పిలుపునిచ్చారు.గత 18 ఏళ్లు నుండి ప్రజా జీవితంలో నా జీవితాన్ని త్యాగం చేసి ప్రజా విద్యార్థి, బహుజన ఉద్యమాలలో పనిచేస్తూ ఎన్నో సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు.నా మా పాణ్యం బహుజనుల ప్రజల్లారా ఒక్కసారి అవకాశం ఇవ్వండీ బహుజనులకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాదీ పార్టీ నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి షేక్ ఫరీదాబి, నందికొట్కూరు నియోజకవర్గం అభ్యర్థి నక్కా రాజేష్ , జూనియర్ న్యాయవాది ఖాదర్ భాషా , పార్టీ నేతలు నక్కా అనిల్ కుమార్,విద్యార్థి నాయకులు రాజు నాయుడు,షేక్ రియాజ్ సురేష్ బాబు ,రామకృష్ణ , కృష్ణ ,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమాంబను దర్శించుకున్న బాలనాగిరెడ్డి

విశాలాంధ్ర-కోసిగి: గ్రామంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమాంబను ఆదివారం మంత్రాలయం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మల్లికార్జున గౌడ్ అధ్వర్యంలో ఫల,పుష్ప అలంకరణతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదన్నారు.దేవుడి దయ వల్ల ప్రజల ఆశీస్సులతో మంత్రాలయంలోనూ రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. మీ అమూల్యమైన రెండు ఓట్లను వైసిపి పార్టీకి వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల ఇన్చార్జి మురళి రెడ్డి వైసిపి మండల నాయకులు పాల్గొన్నారు.